కల్వకుర్తిలో 100 పడకల ఆసుపత్రి

-వైద్య ఆరోగ్యశాఖమంత్రికి ఎమ్మెల్యే కసిరెడ్డి కృతజ్ఞతలు

ఆమనగల్లు, మార్చి8, ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గంలోనీ 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నీ స్థాయి పెంపు చేపట్టి 100 పడకల ఆసుపత్రి గా ప్రభుత్వం జీవో జారీ చేసింది. స్థాయి పెంపు ను స్వాగతిస్తూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శుక్రవారం రాత్రి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను మర్యాద పూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు గత కొంత కాలంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ఆసుపత్రి స్థాయి పెంపు చేపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను పలు మార్లు కలుసుకొని ఎమ్మెల్యే కల్వకుర్తి ప్రాంతము లో వైద్యరంగ బలహీనత గురించి వివరించి ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని మండలాల ప్రజలు అనారోగ్యానికి గురైతే హైదరాబాదు ఆస్పత్రులను ఆశ్రయించవలసి వస్తుందని ఆయన మంత్రికి వివరించి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని స్థాయి పెంపు చేపట్టాలని కోరారు. ఈమేరకు ప్రభుత్వం జీవో నెంబర్87 ద్వారా కల్వకుర్తి సీహెచ్‌సీ ఆసుపత్రిని 100పడకలకు పెంచింది. ఆసుపత్రి నిర్మాణం కొరకు రూ.47.50కోట్ల నిధులు కూడా మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. ఆసుపత్రి స్థాయి పెంపుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. అలాగే మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని మంజూరు చేయాలని కూడా వైద్య శాఖ మంత్రిని కోరగా అందుకు సానుకూలంగా స్పందించి సంరక్షణ కేంద్రాన్ని మంజూరు చే స్తూ ప్రభుత్వపరమైన జీవోను విడుదల చేశారు.



మంత్రి రాజనర్సింహకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఎఆర్ పోలీస్ దర్బార్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 8, ప్రభాతవార్తః జిల్లా ఏఆర్ పోలీస్ సిబ్బంది దర్బార్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ సిబ్బంది తమ విధుల్లో, ముఖ్యంగా ఎస్కార్ట్ డ్యూటీ, గార్డ్ డ్యూటీ, జనరల్ డ్యూటీ, డ్రైవింగ్ డ్యూటీ, ఆఫీస్ వర్క్ తదితర సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను జిల్లా ఎస్పీ కి వివరించారు. ఈ విషయమై ఎస్పీ సానుకూలంగా స్పందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది వ్యక్తీకరించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధింత అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. పోలీస్ డిపార్ట్మెంట్ అనేది క్రమశిక్షణకు మారుపేరని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ముఖ్యమైన విధుల్లో సమయపాలన పాటించడంతో పాటు, నీట్ టర్న్‌ఔట్ అనుసరించాలని తెలిపారు. జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ మంచి గుర్తింపు పొందాలంటే, ప్రతి పోలీస్ అధికారి ఉత్తమంగా పనిచేయాలి. అందరూ బాధ్యతతో పనిచేసి, పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలిఖీ అని, ఇక ముందు ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనని సంప్రదించాలని, పోలీస్ సిబ్బంది సమస్యల కొరకు ప్రత్యేకంగా జిల్లా పోలీస్ కార్యలయంలో "ఫిర్యాదుల పెట్టె"ను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధార్భంగా పోలీస్ డిపార్ట్మెంట్‌లో పని చేస్తున్నా మహిళ అధికారులకు, సిబ్బంది కి, జిల్లాలోని మహిళలందరికి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఆర్ఎస్ఐలు, ఏఆర్ ఎస్ఐలు, ఏఆర్ హెచ్‌సీలు, ఏఆర్ పీసీలు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల కోర్టులో లోక్ ఆదాలత్

-446 కేసుల పరిష్కారం

నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన వారికి లోక్ ఆదాలత్‌లో కెసులను పరిష్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి సాంబశివరావు

చేవెళ్ళ, మార్చి 8, ప్రభాతవార్త

చేవెళ్ల కోర్టులో శనివారం లోక్ ఆదాలత్‌ను విశ్రాంత న్యాయమూర్తి సాంబశివరావు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంగించి డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడిపినందుకు కెసులను చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం చేశారు. మద్యం తాగి వాహనాలను నడిపిన 256 మంది కేసులను పరిష్కరించి రూ.692500 జరిమాన విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన 190 కేసులను పరిష్కరించి రూ.189500 జరిమాన విధించారు.మొత్తం 446 కేసులను పరిష్కరించి రూ.882000 జరిమాన విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం హెచ్చరించారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్‌ను తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

ఎదిరించే ధైర్యాన్ని, చైతన్యాన్ని రగిలించమ్మా

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీ మహిళా దినోత్సవం

మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త, (మార్చి 8) : కొంగు నడుముకు చుట్టవే చెల్లెమా.. ఎదిరించే ధైర్యాన్ని, చైతన్యాన్ని రగిలించమ్మా.. శ్రమజీవిగా, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ఎదుగుతూ నేడు సమాజంలో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, అకృత్యాలకు వ్యతిరేఖంగా పోరాటం చేసే చైతన్య మహిళగా భవిష్యత్ అభివృద్ధికి అవతరించిన వీర నారీమణిగా మ్రోగించాలి విజయ భేరీ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మహిళలకు పిలుపునిచ్చారు. షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పలువురు మహిళలను కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే శంకర్ మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. తాను ఆకలితో పస్తులు ఉండైనా సరే తన కన్న బిడ్డలకు పట్టెడన్నం పెట్టే త్యాగమూర్తి అమ్మ అని కొనియాడారు. ఏ స్వార్థం లేని మహిళలు తమ కుటుంబం, సమాజం కోసం రాత్రింబవళ్లు రెక్కలు ముక్కలు చేసుకొని కష్టపడుతుంటారని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా ఎదుగుతున్నారని, ముఖ్యంగా రాజకీయ రంగం లో కూడా రాణిస్తున్నారని అన్నారు. సమాజంలో మహిళల పట్ల దాడులు, దౌర్జన్యాలు, అకృత్యాలు పెరిగిపోయాయని, వీటిని సమూలంగా చట్టాల ద్వారా పెకిలివేస్తామని అన్నారు. మహిళలు పనిచేసే ప్రాంతాల్లో వెలికి చేష్టలు, వెటకారాలకు గురవుతుండడం బాధాకరమని, సమస్యలు ఉన్నచోట కొంగు నడుముకు చుట్టి ధైర్యాన్ని కూడగట్టుకొని ఎదిరించాలని, వీరనారిగా తన సత్తా చాటాలని సూచించారు. అనంతరం మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల మాట్లాడుతూ మహిళలు కాలచక్రంలో ముల్లులా అనునిత్యం తన కుటుంబాన్ని, సమాజాన్ని, గ్రామాన్ని, దేశాన్ని అన్నింటిని ఓర్పుతో నెట్టుకువస్తుందని అన్నారు. అదేవిధంగా నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక గౌడ్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, తనలాంటి మహిళలు ఎందరో రాజకీయాల్లో కూడా రాణిస్తున్నారని అన్నారు.

డివైడర్‌కు ఢీ కోట్టుకోని యువకుడు మృతి

మొయినాబాద్, మార్చి, 8, ప్రభాతవార్త : ద్విచక్రవాహనంతో డివైడర్‌ను ఢీ కొట్టుకోని ఓ యువకుడు మృత్తి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్‌లో చోటుచేసుకుంది, పోలీసులు మృతుడి తండ్రి ఈడిగి వెంకటేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిల్కూర్ గ్రామరెవెన్యూలోని జెబిఐఈటి కళశాల ఎదురుగా ఉన్న డైమండ్ సీటి వెంచర్ నివాసితుడు, ఈడిగి శ్రీకాంగ్ గౌడ్ (19) మృతుడు శ్రీకాంత్ తేది 7,03, 2025 న రాత్రి 20: 30 నిమిషాల సమయంలో తన కుమారడు శ్రీకాంత్ హిమాయత్‌నగర్ నగర్‌లోని తన స్నేహితుడి వివహానికి వారి వోండాశైన్ భైక్ నెం: టి.ఎస్07, జిజెడ్,4095 పై వెళ్లాడని తేది 8,03,2025 సమయం 3 గంటల 50 నిమిషాలకు మృతుడి శ్రీకాంత్ స్నేహితుడు గణేష్, హిమాయత్‌నగర్ తన తండ్రికి ఫోన్‌చేసి తన కోడుకు శ్రీకాంత్ సుజాత స్కూల్ సమీపంలో యాక్సిడెంట్ జరిగిందని చెప్పాడు, తన తండ్రి వెంకటేష్ సంఘటన స్థలానికి వెల్లి చూసి యాక్సిడెంట్ గూర్చి తెలుసుకొని తన కుమారుడు తన స్నెహితుడి వివాహానికి వెళ్లి వస్తుండగా అతని భైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కోట్టగా కిందపడి తల మరియు ముఖంపై రక్తగాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడని తెలసింది, ఇట్టి విషయం పై కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు,

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అలియాబాద్‌లో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగ మహిళలను సన్మానించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్‌రెడ్డి,పాల్గొన్న జిల్లా, మండల యూత్ కాంగ్రెస్ నాయకుల దృశ్యం

మహిళలతో కేక్‌కట్ చేపిస్తున్న మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కెఎల్ఆర్.

పెద్దేముల్‌లో మహిళా దినోత్సవ సంబురాలలో పాల్గొన్న దృశ్యం

శామీర్‌పేట మండలంలోని

శామీర్‌పేట, మార్చి 8, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మహిళలకు ప్రాధాన్యత దక్కుతుందని, వారికి పెద్దపీట వేస్తుందని, సంక్షేమ పథకాలు కూడ మహిళలనే లబ్దిదారులుగ గుర్తిస్తుందని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్‌రెడ్డి అన్నారు. శనివారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగ మహిళలకు శుభాకాంక్షలు తెలిపి సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్‌రెడ్డి మహిళలను ఘనంగా సన్మానించారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.శ్రీకర్‌రెడ్డి అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగ రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ హయాం నుంచి కాంగ్రెస్ పార్టీ మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని, ఇందిరాశక్తి, మహిళా శక్తిగా సాధికారతను గుర్తిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడ మహిళలకే అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్‌ప్రసిడెంట్ పొన్నం తరుణ్‌గౌడ్,జిల్లా అధ్యక్షులు బొమ్మక్ అజయ్, అసెంబ్లీ ప్రసిడెంట్ రాహుల్‌యాదవ్,వైస్ ప్రసిడెంట్ రాము,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.శ్రీకర్‌రెడ్డి, ఏ బ్లాక్ మహిళా ప్రసిడెంట్ కోమలత, సత్‌కిషోర్ ఉపాధ్యక్షులు, మహిళా ఉపాధ్యక్షురాలు సుజాత, గ్రామ అధ్యక్షురాలు రేవతి, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాహుల్‌యాదవ్, రాష్ట్రకార్యదర్శి సురేశ్, పలువురు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలో...

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, మార్చి 8 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కెఎల్ఆర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సెలవు లేకుండా నిరంతరం శ్రమించే ఆదిరాశక్తి, నిత్యం లేకుండా కోసం ఆలోచించే ఆదర్శమూర్తి, బిడ్డల కడుపు, ఆకలి కోసం నిరంతరం పరితపించే మాతృమూర్తి, ఈ సృష్టికి కారణ జన్మురాలైనా దేవతా మూర్తి, మన జన్మకు కారణమైన స్త్రీ మూర్తిని గౌరవిద్దామన్నారు. మహిళలను గౌరవించడం అంటే మన అమ్మను గౌరవించినట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ మండలంలో

పెద్దేముల్, మార్చి 8, ప్రభాతవార్త: సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి అన్నారు. శనివారంఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దేముల్ మండల కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మాజీ వైస్ యంపిపి మధులత, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ బుజ్జమ్మ, సీనియర్ నాయకురాలు సుమిత్ర రాథోడ్ కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా దినోత్సవమనేది మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను జరుపుకునే దినోత్సవమని అన్నారు.మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత కోసం ఈ రోజును అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా గుర్తించడం అభినందనీయమని అన్నారు. మహిళలఅన్ని రంగాలలో ముందుండి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ రేణుక, వరలక్ష్మి, కమిలిబాయి, ఎఎన్ఎం వెంకటమ్మ, ఆశావర్కర్లు అనూష, పుష్ప, మల్లీశ్వరీ పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ వెంటనే అమలు చేయాలి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 8, ప్రభాతవార్తః తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పేషెంట్ కేర్ స్వీపర్ కి 2 సంవత్సరాల ఈఎస్ఐ, పీఎఫ్ కార్మికుల అకౌంట్లో జమ చేయని ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిపై వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేస్తూ, సిఐటియు తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాండూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో పేషెంట్ కేర్ స్వీపర్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే.శ్రీనివాస్, అధ్యక్షులుగా సంగమ్మ, ఉపాధ్యక్షులు బి. బాలమణి, అమరావతి, నవనీత, ఎల్లప్ప సహాయ కార్యదర్శి సంతు మాసప్ప, కోశాధికారి ఉమాదేవి, ప్రధాన కార్యదర్శి పద్మ, కమిటీ సభ్యులు జలీల్, రాజు, వినోద, అనంతమ్మ, పద్మమ్మ, లలిత ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కాంట్రాక్టు ఓట్ సోర్సింగ్ విధానంలో అనేక మంది మహిళలు పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పిసూక్త, కనీస వేతనం 26 వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక ప్రభుత్వాలు మారిన కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకులు మారకుండా శ్రమ దోపిడీ చేస్తున్నరని అన్నారు. ప్రభుత్వాలు ఏజెన్సీలపై చర్య తీసుకోవాలి డిమాండ్ చేశారు. తాండూర్ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో స్వీపర్ కి పేషెంట్ కేర్ కు కనీస వేతనం 26 వేల రూపాయల అమలు చేయాలని, కార్మికుల పై ఏజెన్సీల వేధింపులు అరికట్టాలని 2 సంవత్సరాలు నెలల ఎండి పీఎఫ్ ఈ ఎస్ఐ కట్టకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్న వినాయక ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాండూర్ ప్రభుత్వం జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వం కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనాలు ఈఎస్ఐ గాని పిఎఫ్ కార్మికుల ఖాతాలో వేయనందుకు అనేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికులకు కనీస వేతలనాకు నోచుకోకుండా శ్రమ దోపిడీ చేస్తున్న ఏజెన్సీలు ప్రతినెల వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని, కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని, గుర్తింపు కార్డులు ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వీపర్స్, పేషెంట్ కేర్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కమిటీతో సీఐటీయూ నాయకులు

సిఎం ఆదేశాలు బేఖాతర్..

-సీమ వాగు నుండి సీక్రెట్‌గా రాత్రుల్లో ఇసుక అక్రమ రవాణా..

-కాగ్నాను కొల్లగొట్టి కాసులు దండుకుంటున్న ఇసుకాసురులు

-వాల్టాకు తూట్లు..చోద్యం చూస్తున్న సమన్వయ శాఖాధికారులు

-ప్రభుత్వ ఆదాయానికి గండి

బొంరాస్‌పేట్, మార్చి 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని సీమ వాగు పరీవాహక ప్రాంతం నుండీ సీక్రెట్ గా రాత్రుల్లో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నా...అడ్డుకొని అదుపు చేయాల్సిన సమన్వయ శాఖాధికారులు ఆమ్యామ్యాలకు అలవాటు పడుతుండడంతో దర్జా గా మూడు ట్రాక్టర్లు ఆరు లారీలు గా ఇసుక దందా కొనసాగిస్తూ వాల్ట చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. వివరాల్లో కెళితే మండల పరిధిలోని సీమ వాగు పరీవాహక ప్రాంతాలైనా ప్రధానంగా మహంతిపూర్, దుప్పల్ల గ్రామాలలో వర్షా కాలంలో వచ్చిన వరదల వల్ల ఇసుక మేటలు ఏర్పడతాయి. నిత్యం జేసీబి ల సహాయం తో ఇసుకను తోడుతు పరిసర ప్రాంతాలు బొమ్మరాస్ పేట్, తుంకి మెట్ల, నాగిరెడ్డి పల్లి, కొత్తూరు, పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాలకు తరులుతుంది. ఈ ప్రాంత ఇసుకకూ డిమాండ్ ఎక్కువగా ఉండటంతో..ఒక టిప్పర్ కు 25వేలు, చొప్పున, ట్రాక్టర్ కు 4 నుండి 6వేల కు యదేచ్ఛగా విక్రయిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. మండల పరిధితో పాటూ నియోజకవర్గ కేంద్రం లోని అభివృద్ధి పనులకు సైతం జిల్లా ఉన్నతాధికారులు ఇసుక రవాణా కూ అనుమతి లిస్తుండడంతో ఇదే అదునుగా భావించి అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. వాల్టా చట్టాన్ని అనుసరించి ఇసుక రవాణా కై అధికారికంగా అనుమతి పొందిన వాహన దారులు సంబంధిత కార్యాలయ పని వేళలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు అనుమతి పొందిన ప్రాంతానికి ఇసుక రవాణ చేపట్టాలి. అధికారులు రేచ్ లో కార్యాలయ సిబ్బంది ని నియమించి వాహనాల వివరాలు నమోదు చేసుకోవాలి. అందుకు విరుద్ధంగా ఇటు అధికారులు..అటు ఇసుకాసురులు వ్యవహరిస్తూ అనుమతుల పేరిట పగలు రాత్రి అనే తేడా లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక అక్రమ రవాణా కు పాల్పడుతూ రెచ్చిపోతున్నారు. ఇసుక తరలింపు తో పరిసర ప్రాంతాలలో పొలాల్లో వేసుకొన్న బోర్ల ల్లో భూగర్భ జలాలు అడుగంటుతుండగ పంటలు ఎండుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి కొందరు ఇసుకాసురులు మహంతి పూర్ గ్రామ పరిసర ప్రాంత సీమ వాగు నుండి అక్రమంగా ట్రాక్టర్ లలో ఇసుకను నిల్వ చేస్తుండడం గ్రామానికి చెందిన కొందరు యువకులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు అక్కడికి వెళ్ళడంతో ఇసుకాసురులు ఇసుక నిల్వలను వదిలి పరారయ్యారు. భూగర్భ జల పరిరక్షణ కోసం ఇక ముందు అక్రమ ఇసుక రవాణ కొనసాగకుండ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ కు సోమవారం ప్రజావాణి లో ఫిర్యాదు చేయనున్నట్టు వారు తెలిపారు. ఇక నైన ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా పై సీఎం ఇచ్చిన ఆదేశాలు ఖచ్చితంగా అమలు అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయ మై స్థానిక ఎస్సై రవూఫ్ నీ వివరణ అడుగగా..శుక్రవారం రాత్రి మహంతిపూర్ గ్రామం నుండి కొందరు యువకులు అక్రమ ఇసుక రవాణ జరుగుతున్నదని తన దృష్టికి తీసుకుని వచ్చారని...వెంటనే సిబ్బందిని పంపించానని ఆయన బదులిస్తూ ఇసుక నిల్వల పై తదుపరి చర్యలు తీసుకునే అధికారం తహసీల్దార్ దేనని సమాధానమిచ్చారు.

మమంతిపూర్ సీమవాగు పరివాహక ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచి ఇసుక

రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటుతో ప్రయోజనాలు

సమావేశం అయిన రైతులు

మాడ్గుల,రంగారెడ్డి అర్బన్,మార్చి8,ప్రభాతవార్త:-

సేవా స్ఫూర్తి ఫౌండేషన్ హైద్రాబాద్ ఆధ్వర్యంలో మాడ్గుల మండలంలోని నాగిళ్లలో రైతు ఉత్పత్తి దారుల సంఘాల ఏర్పాటు ఆవశ్యకత, అంశాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ గొల్లపెళ్ళి రత్నాకర్ మాట్లాడుతూ రైతులు రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు చేయడం వల్ల పొందే ప్రయోజనాలు తెలియజేశారు, సంఘం లో రైతులు వాటాధనం చెల్లించి సభ్యులుగా చేరడం వల్ల, రైతుల సంఘటిత శక్తి పెరుగుతుందన్నారు.వ్యవసాయానికి కావాలసిన ఉపకరణాలు (విత్తనాలు, ఎరువులు, సస్యరక్షణ మందులు, యంత్ర పరికరాలు) ఉమ్మడిగాతెప్పించుకోవడం ద్వారా సాగుఖర్చును తగ్గించుకొని అధిక ఆదాయం పొందవచ్చన్నారు.నూతన పాడి యాజమాన్య పద్ధతులపై ఉమ్మడిగా శిక్షణలను పొంది పంటలను ఉత్పత్తి చేసే సమయంలో సలహాలను ఇచ్చిపుచ్చుకోవడం వలన అధిక ఉత్పత్తిని పొందవచన్నారు.ఉమ్మడిగా విక్రయించడం వలన పంటకు అధిక ధరను పొంది పాల ధరల నిర్ణయంపై వ్యాపారులతో, రిటైల్ కంపెనీలతో జరిపే లావాదేవీలతో రైతులు బేరమాడే శక్తిని పెంచుకోవచ్చారు. అవసరమైన మౌలిక వసతులను కస్టమ్ హైరింగ్ సెంటర్లు, యంత్రాలు, వెయింగ్మీషన్లు, గోదాములు, శీత గిడ్డంగులు, ప్రాసెసింగ్ యూనిట్లు) ఉమ్మడిగా ఏర్పాటు చేసుకొని వాటిని నిర్వహించుకోవచ్చున్నారు.ప్రభుత్వం నుండి వచ్చే వివిధ రకాల పథకాలను సులువుగా పొంది సంఘ సభ్యులు లబ్ది పొందవచ్చున్నారు.గ్రామ స్థాయిలో వ్యవసాయానికి, వ్యవసాయేతర పరిశ్రమలకు సామాజిక సాధికారతకు వివిధ రకాల శిక్షణలను పొందడం వలన జీవన ప్రమాణాలు పెంచుకోవచ్చనీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్ సుగ్రీవరెడ్డి, రైతులు మాజీ యంపిటిసి సభ్యులు సురమల్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ బండ నర్సింహ,పాలకూర్ల వెంకటయ్య,మాజీ ఉపసర్పంచ్ బర్రె శ్రీశైలం, సురమల్లచెన్నయ్య ,నక్కేరి వెంకటయ్య,గంగా జంగయ్య, పులికంటి మహేష్,బాజారు.యాదయ్య సాటు.జంగయ్య సున్నపు. బీరయ్య, మర్రిపల్లి.జంగయ్య, నాగిళ్ల రాములు, ఉడతల నరసింహ, బొజ్జ నరసింహ రెడ్డి, ఉడతల.మహేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కడ్తాల్, మార్చి 8, ప్రభాతవార్త :

నేటి సమాజంలో మనిషి ప్రశాంతంగా జీవించాలి అంటే ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మి

మహిళల్ని గౌరవిద్దాం

-మంత్రి సీతక్క

బేగంపేట మార్చి 8,ప్రభాతవార్త

మహిళలను గౌరవిద్దాం.మహిళలను ఎదగనిద్దాం వారిని తల ఎత్తుకుని తిరగనిద్దాం అని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ఉదయం నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా లో ఉమెన్ సేఫ్టీవింగ్ ,హైదరాబాద్ సిటీ పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్ ను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క) ,నగర పోలీసు కమీషనర్ సీ.వీ.ఆనంద్,ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లతో కల్సి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడారు. మహిళలను ఆత్మ గౌరవంతో తల ఎత్తుకొని తిరగనిద్దామన్నారు.మహిళలు ఫిజికల్ ఫిటెనెస్‌తో పాటు మానసిక ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు.ఈ సమాజంలో మహిళలంటే చిన్న చూపు ఉందన్నారు.సమాన పనికి సమాన వేతనం కావాలి అని ఒకప్పుడు ప్రతిపాదనతో ఐక్యరాజ్య సమితి ఉమెన్స్‌డేను ప్రకటించిన తరువాత అన్ని దేశాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపు కుంటున్నాయని తెలిపారు.పురుషులతో సమానం గా మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడుతున్నా రని అన్నారు.మత్తుకు దూరంగా ఉంటామని ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలన్నారు.మత్తు నుంచి ఈ సమాజాన్ని చైతన్యవంతమైన సమాజంగా మనల్ని మనం రూపొందించుకోవాలన్నారు.నగర పోలీసు కమీషనర్ సీ.వీ.ఆనంద్ మాట్లాడుతూ సీటీ పోలీసు విభాగంలో 8మంది మహిళా డీసీపీ లు ఉన్నారని, మహిళా ఎస్‌హెచ్‌ఓ లను కూడా ఏర్పాటు చేసామని పోలీసు విభాగంలో 13శాతం అవకాశాలు కల్పిస్తామన్నారు.హుస్సేన్ సాగర్ తీరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సం దర్భంగా వాక్ నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తంచేసారు.అనంతరం పీపుల్స్‌ప్లాజా నుంచి ప్రారంభమైన 5కే రన్ సచివాలయం మీదుగా తిరిగి పీపుల్స్ ప్లాజా వరకు సాగింది.ఈ రన్‌లో పోలీసు ఉన్నతాధికారులు, హైదరాబాద్ సీటీ సెక్యూరిటీ సర్వీసెస్, ఉమెన్‌సేఫ్టీ వింగ్,అధికారులు మహిళలు యువతీ,యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

నేటి నుండి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

పరిగి మార్చ్ 8 ప్రభాతవార్త

వికారాబాద్ జిల్లా, పరిగి పట్టణం బాలాజినగర్ లోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 38 వ వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభమవుతాయని ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి తెలిపారు... ఆలయంలో జరుగుతున్న హోమ గుండాల పనులు, ఇతర కార్యక్రమాలను, బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సిద్ధాంతి పార్థసారథి , పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్న గారి పరుశురాం రెడ్డి , ఆలయ కమిటీ సభ్యులు ఆలూరు నర్సింలు గుప్తా, ఎర్రగడ్డ పల్లి గోపాల్, పి. సురేఖ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల రఘు మోహన్ రెడ్డి , ఎస్పీ బాబయ్య , మార్కెట్ డైరెక్టర్ శశికళ ఆనందం, చిన్న నరసింహులు, కుడుముల వెంకటేష్, తదితరులు పరిశీలించారు.ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి గారు మాట్లాడుతూ నేటినుండి జరగబోయే బ్రహ్మోత్సవాల్లో పరిగి నియోజకవర్గ ప్రజలు, భక్తులు, నాయకులు , పెద్ద ఎత్తున పాల్గొని లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు...

మెదడులో కల్లోలం...

-45ఏళ్లలోపు వారిలోనూ బ్రెయిన్ స్ట్రోక్
-అవగాహన లోపం ..జీవనశైలే కారణం
-వంశపారంపర్యంగా కూడా వచ్చే అవకాశం
-ధూమపానం, డ్రగ్స్ అలవాట్లతోనూ ముప్పు
-మహిళల్లో హార్మోన్ల ఇబ్బందులతో స్ట్రోక్‌కు ఛాన్స్
-తగిన జాగ్రత్తలు అవసరం అంటున్న వైద్యులు

హైదరాబాద్, మార్చి 8,ప్రభాతవార్త:

శరీర అవయవాల పనితీరును నియంత్రించే మెదడు దెబ్బతినడం వల్ల కలిగే వ్యాధి బ్రెయిన్‌స్ట్రోక్. మెదడులో రక్తం సరఫరా సరిగ్గా జరగకపోవడం, రక్తనాళాలు చిట్లటం వంటి కారణాలతో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై పక్షవాతం బారిన పడతారు. ఈవ్యాధి ఒకప్పుడు వృద్ధాప్యంలో ఉన్నవారికే వచ్చేది. కానీ ప్రస్తుతం30 నుంచి 45ఏళ్ల లోపు యువత కూడా దీని బారినపడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. జీవన విధానంలో మార్పులు, తీవ్రమైన ఒత్తిడి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాలవల్ల అనే మంది పక్షవాతానికి గురవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

30శాతం మంది యువతే ..

ఒకప్పుడు 55-60 ఏళ్లవారు ఎక్కువగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యేవారు. కానీ ప్రస్తుతం బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురయ్యే వారిలో 25నుంచి 30శాతం మంది 45ఏళ్లలోపు వారే ఉంటున్నారు. హైదరాబాద్‌లోనూ రోజురోజుకు బ్రెయిన్‌స్ట్రోక్ కేసులు పెరుగుతున్నాయి. నిమ్స్‌లో నెలకు 40-50మంది వరకు ఈసమస్యలతో చేరుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. వారికి వ్యాధి తీవ్రతను బట్టి జనరల్ మెడిసిన్, ఏఎంసీ న్యూరాలజీ విభాగాల్లో ఉంచి చికిత్స అందిస్తున్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో వస్తున్న వారిలో రక్తంలో గడ్డలు ఏర్పడి మెదడుకు సరిగా రక్తప్రసరణ జరగకపోవడం వల్ల వచ్చే స్ట్రోక్ (ఇస్కిమిక్) 80శాతం మంది,రక్తనాళాలు చిట్లి (హెమరైజ్)20శాతం మంది ఉంటున్నారు.

ప్రధాన కారణాలు ఇవే..

పెద్దవయస్సు వారిలో రక్తపోటు, మధుమేహం స్ట్రోక్‌కు కారణంగా చెబుతున్నారు. 45ఏళ్ల వయస్సులోపు వారిలో హోమోసిస్టిన్, సిక్కుసెల్ అనే రక్తంలో జెనిటిక్ లోపాలు, వంశపారంపర్యం హెరాయిన్‌వంటి డ్రగ్, మద్యపానం, ధూమపానం, ప్రమాదాల్లో తలకు గాయాలైన వారిలో ఎక్కువగా స్ట్రోక్ వస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. వీరితో పాటు కదలిక లేని జీవన విధానం కారణంగా కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి స్ట్రోక్‌కు గురవుతున్నట్లు వెల్లడిస్తున్నారు. ఆడవారిలో హార్మోనల్ ఇబ్బందులు, రక్తనాళాల్లో లోపాల కారణంగా కూడా స్ట్రోక్ రావచ్చంటున్నారు. గుండెలోపాలు ఉన్న వారిలోనూ బ్రెయిన్‌స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఎక్కువని వివరిస్తున్నారు.

ఆనాలుగు గంటలే కీలకం..

ఇప్పుడు బ్రెయిన్ స్ట్రోక్‌కు అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. లక్షణాలను గుర్తించి ,నాలుగు గంటల్లోపు అస్పత్రిలో చేరుకుంటే స్ట్రోక్‌తో వైకల్యం రాకుండా వైద్యులు కాపాడగలుగుతున్నారు. ఇస్కిమిక్ స్ట్రోక్ వచ్చిన వారిలో త్రోంబలైసిస్ ఇంజెక్షన్‌ను ఇవ్వడం ద్వారా రక్తంలోని పూడికలు కరిగేలా చేస్తున్నారు. ముఖం, చేయి, కాలు ముఖ్యంగా శరీరం ఒకవైపున ఆకస్మిక తిమ్మిరి, బలహీనత ఏర్పడటం, ఆకస్మికంగా గందరగోళం ఏర్పడటం, మాట్లాడటం, అర్థం చేసుకోవడంలో ఇబ్బంది, కంటి చూపు మందగించడం, తలతిరగడం, బ్యాలెన్స్ తప్పడం, ఆకస్మికంగా తీవ్రమైన తలనొప్పి వంటికి బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలుగా వైద్యులు చెబుతున్నారు.

జీవనవిధానం ముఖ్యం..

ప్రతి ఒక్కరూ మంచి జీవన విధాన్ని అలవాటు చేసుకోవాలి. కదలిక లేనిజీవన విధానం కారణంగా చిన్నవయస్సులోనే కొలస్ట్రాల్ స్థాయిలు పెరిగి మధ్య వయస్సు వచ్చేసరికి స్ట్రోక్‌కు దారి తీస్తున్నాయి. వంశపారంపర్యంగా స్ట్రోక్ వచ్చే అవకాశాలు ఉన్నవారు మందులు సక్రమంగా వాడటం ద్వారా ముప్పును తప్పించుకోవచ్చు. రోజూ వ్యాయామం చేయడం, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా చాలావరకు ఈవ్యాధిని నివారించవచ్చు.

పసి పిల్లలను విక్రయిస్తున్న ఇద్దరు మహిళల అరెస్టు

-నలుగురు చిన్నారులను స్వాధీనం చేసుకున్న పోలీసులు
-రూ. 30 వేల కొనుగోలు రూ.5 లక్షలకు విక్రయం

ఎల్.బి.నగర్, మార్చి 8 ప్రభాతవార్త:

పసిపిల్లలను అక్రమంగా విక్రయిస్తున్న గుట్టును పోలీసులు రట్టు చేశారు. చిన్నారులే లక్ష్యంగా చేసుకొని వ్యాపారం చేస్తున్న ఇద్దరు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. చిన్నారులను క్రయవిక్రయాలు చేస్తున్న ఇద్దరు మహిళల వద్ద నుంచి నలుగురు చిన్నారులను పోలీసులు కాపాడారు. పిల్లలు లేని తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకొని ఈ దందా కొనసాగిస్తున్నారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నారులను విక్రయిస్తున్న ప్రధాన సూత్రధారి వందనబేన్ జిగర్‌బాయ్ పాంచాలును(35) గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో పోలీసులు అదుపులోకి తీసుకొని నగరానికి తీసుకువచ్చారు. వందనను విచారించేందుకు రాచకొండ పోలీసులు కోర్టులో కస్టడీ పిటీషన్ కూడా దాఖలు చేశారు. వందన బెన్ తన వ్యాపారాన్ని విస్తరించడం కోసం హైదరాబాదుకు చెందిన కోలా కృష్ణవేణి(30) దీప్తి, సంపత్‌కుమార్‌లను తన ఏజెంట్లు సావిత్రి సునితాలతో నలుగురు పిల్లలను అహ్మదాబాద్ నుంచి హైదరాబాదుకు తరలించి మగ శిశువులను రూ .5 లక్షలకు, ఆడ శిశువులను రూ.3లక్షలకు విక్రయించినట్లు సమాచారం. అయితే శిశువులను విక్రయిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో రాచకొండ పోలీసులు పది రోజుల క్రితం చైతన్యపురిలో మగ శిశువును విక్రయిస్తుండగా పట్టుకున్నారు. శిశు విక్రహాలకు సంబంధించి పోలీసులకు పట్టు పడడంతో అప్పటినుంచి వందన బెన్ పరారీలో ఉన్నారు. గత పది రోజులుగా మల్కాజ్గిరి ఎస్‌ఓటి ఇన్స్పెక్టర్ జానయ్య బృందం అహ్మదాబాద్‌లో తిష్టవేసి ఎట్టకేలకు ఈనెల 7వ తేదీన వందనబెన్‌ను అదుపులోకి తీసుకొని నగరానికి తీసుకువచ్చారు. అయితే అహ్మదాబాద్‌లోని పలు ఆసుపత్రులతో పాటు కొంతమంది ఏజెంట్ల ద్వారా వందన బెన్ రూ.30 వేలకు శిశువులను కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అక్కడ కొనుగోలు చేసిన శిశువులను హైదరాబాదులోని ఏజెంట్ల ద్వారా ఇటీవల నలుగురిని విక్రయించినట్లు పోలీసు విచారణలో తేలింది. వారిని పోలీసు కస్టడీలోకి తీసుకున్న తర్వాత పోలీసులు శిశువుల తల్లిదండ్రుల ఆచూకీ గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని డిఎన్ఏ పరీక్షలను నిర్వహించి అసలు తల్లిదండ్రులను రిపోర్టుల ద్వారా గుర్తించే పనిలో ఉన్నారు. కాగా నగరానికి చెందిన కృష్ణవేణి (30) నేతృత్వంలో నగరంలో శిశువుల విక్రయం జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. వందన అహ్మదాబాద్ లో శిశువులను తక్కువ ధరకు కొనుగోలు చేసి తన ఏజెంట్ల ద్వారా కృష్ణవేణికి శిశువులను పంపించి నగరంలో శిశువుల విక్రయాల కార్యకలాపాలు కొనసాగిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ప్రస్తుతం వందన బెన్, కృష్ణవేణి లు పోలీసుల కస్టడీలో ఉన్నారు. కాగా శిశువుల క్రయవిక్రాలకు సంబంధించి మరో 15 మంది నిందితులు అరెస్టు అయినట్లు సమాచారం. ఈ 15 మంది సమాచా రం మేరకే వందన బెన్, కృష్ణవేణి పోలీసులకు పట్టుబడ్డారు.

ఔషధ సుగంధ పంటలతో రైతులు అధిక లాభాలు : సీనియర్ సైంటిస్టు జ్ఞానేష్

శంషాబాద్. మార్చ్ 8 ప్రభాతవార్త.

సుగంధ ఔషధ పంటలతో రైతులు అధిక దిగుబడులు సాధించి పెద్ద మొత్తంలో లాభాలు నడిచే అవకాశం ఉన్నదని కేంద్రీయ ఔషధ సుగంధ మొక్కల సంస్థ పరిశోధన కేంద్రం (బోడుప్పల్) సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ జ్ఞానేశ్ సూచించారు. శంషాబాద్ మండలంలోని గండిగూడ గ్రామంలో జిల్లా రైతు సమన్వయ సంఘం సభ్యులు గాదే రాజశేఖర్ శనివారం ఏర్పాటు చేసిన ఒక్కరోజు అవగాహన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ జ్ఞానేష్ మాట్లాడుతూ ఔషధ సుగంధ మొక్కలకు మంచి డిమాండ్ ఉన్నదని తెలిపారు. సామాన్య పంటలతో పోలిస్తే ఇందులో అధిక లాభాలు గడించవచ్చని ఆయన సూచించారు. ఔషధ మొక్కల సాగువలన ఎకరానికి లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం వచ్చే అవకాశం పుష్కలంగా ఉన్నదని సూచించారు. సదస్సుకు హాజరైన రైతులకు నిమ్మగడ్డి. పామ్ రోజ్. కాశి గడ్డి. తులసి. జేరేనియం తదితర రకాల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాదె రాజశేఖర్ మాట్లాడుతూ ఔషధ సుగంధ మొక్కలను పెంచే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేయాలని కోరారు. ఈ సాగు విధానంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందజేస్తున్నదని ఆయన సూచించారు. సుగంధ మొక్కలను పెంచేవారు తమ పంటల నుండి ఆయిల్ తీయడానికి కావలసిన సహాయ సహకారాలను అందజేస్తామని తెలిపారు. తమ వ్యవసాయ క్షేత్రంలో ఖరీదైన యంత్రాలు ఉన్నాయని రైతులు వాటిని ఉపయోగించుకునేందుకు తాము అనుమతి ఇస్తామని రాజశేఖర్ అన్నారు. సుగంధ ఔషధ మొక్కలను పెంచే రైతులకు అవగాహన కల్పించడంతోపాటు వారికి ఎలాంటి సమస్యలు ఉన్న తాము వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ పంటలకు మార్కెటింగ్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ ఆర్ సీనియర్ టెక్నీషియన్ రంజిత్ కుమార్. వై వి ఎస్ స్వామి. గ్రామ భారతీయ అధ్యక్షుడు విఠలయ్య గౌడ్. రైతులు గాదె రామ్మోహన్. శ్రీనివాస్. గుండ్రాతి కృష్ణ పటేల్. తదితరులు పాల్గొన్నారు.

సుల్తాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం

శంషాబాద్. మార్చ్ 8 ప్రభాతవార్త . మండలంలోని సుల్తాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరు అయిన గృహ నిర్మాణానికి స్థానిక మాజీ సర్పంచ్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు దండు ఇస్తారి శనివారం ముగ్గు పోసి ప్రారంభించారు. మొహ్మద్ గౌస్ భాష కు మంజూరు అయిన ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. లబ్ధిదారులు వెంటనే పనులను ప్రారంభించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి చేసుకోవాలని దండు ఇస్తారి సూచించారు. ఇళ్ల నిర్మాణం కొనసాగిస్తున్న వారికి అంచల అంచలుగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ గౌడ్ మల్లికార్జున్ , శివ గౌడ్ , నర్సింగ్ ముదిరాజ్ , మైలారం రాజు , భీష్మ గౌడ్ , సాయి , ఇక్బాల్ తదిరులు పాల్గొన్నారు.

మహిళ మోర్చా నేతలకు సన్మానం

అత్తాపూర్ మార్చి8,ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గ్ వెంకటేష్ ఆధ్వర్యంలో అత్తాపూర్ డివిజన్ మహిళా మోర్చా నాయకురాలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సెక్రెటరీ కొమురయ్య విచ్చేసి మాట్లాడారు... రాబోయే కాలంలో మహిళా నరీ శక్తి అత్యంత శక్తివంతంగా మారుతుందని అదేవిధంగా కేంద్రంలో మోడీ మహిళలకు 33 బిల్లును కూడా ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడం సుధాకర్ రాచూరి రాజశేఖర్ విజయ్ కుమార్ జయానాంద్ రెడ్డి రావుల జగన్ రాజు పైల్వాన్ వెంకట్ రెడ్డి శశికాంత్ శర్మ మహిళా నాయకులు ఉమా అలాలే అమృత అనురాధ సరిత రెడ్డి కృష్ణవేణి గాయత్రి స్వప్న రెడ్డి ఉమా అర్చన సీమ ముఖేష్ బిరాధర్ బాలకృష్ణ రాము అనిల్ శేఖర్ విజయ స్వామి తదితరులు

ఎంపి డికె అరుణకు శుభాకాంక్షలు తెలిపిన బాల్ రెడ్డి

అత్తాపూర్ మార్చి8,ప్రభాతవార్త :

మహిళా దినోత్సవ సందర్భంగా ఎంపి డికె అరుణను బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆదర్శవంతమైన మహిళగా,పరిణితి చెందిన రాజకీయ నాయకురాలిగా, విజయవంతమైన నేత గా అరుణమ్మ ప్రస్థానం అందరికీ స్ఫూర్తి దాయకం అని అన్నారు. అరుణమ్మ లో ధైర్యం,తెగువ,పోరాట పటిమ ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకుని తమ జీవితాల్లో విజయవంతం కావాలి అని ఆయన ఆకాంక్షించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : దీప మల్లేష్

శంషాబాద్. మార్చ్ 8. ప్రభాతవార్త : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని శంషాబాద్ స్నేహ మహిళ బ్యాంకు చైర్మన్ దీపా మల్లేష్ సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్నేహ మహిళ బ్యాంకు ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వాణిజ్య వ్యాపార రంగాల్లో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి మహిళలు. మహిళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నదని సూచించారు. మహిళలు లేకుంటే సృష్టి లేదని మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని దానిని అందరూ గుర్తించి ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంక్ సెక్రటరీ సునీత ఏపిఎం అహల్య సీసీ జయలక్ష్మి. సభ్యులు నాగమణి.హైమావతి. అనసూయ.దశావతి.మంగమ్మ. రంగ పద్మ. అరుంధ రాణి.వరలక్ష్మి జ్యోతి.మాధవి.సభిత. బాలమణి.అరుణ పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి : ఎంపి ఈటల

సమావేశంలో మాట్లాడుతున్న ఈటెల రాజేందర్

జగద్గిరిగుట్ట, మార్చి 8, ప్రభాతవార్త

జగదిరిగుట్ట కొండపై వెలిసిన 16 ఆలయాల కాంపౌండ్ వాళ్లకు కూల్చివేస్తామని చెప్పి హైడ్రా, కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ విషయాన్ని ఆయా సంఘాలు జెకె శేఖర్ యాదవ్ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్‌కి తెలియజేయగా వారు స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లి ఆలయాలకు అండగా ఉండాలని చెప్పేసి వారిని జగద్గిరిగుట్ట కొండపైకి తీసుకురావడం జరిగింది. కన్యకా పరమేశ్వరి టెంపుల్ ఆవరణలో అన్ని సంఘాలు వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ పాల్గొని, గుడి కాంపౌండ్ వాళ్ళు కూలగొట్టకుండా సీఎం దృష్టికి, హైడ్రా కమిషనర్ దృష్టి తీసుకెళ్లి కూల్చివేత నోటీసులను రద్దు చేసే విధంగా మాట్లాడుతానని, హిందూ దేవాలయాల ప్రహరి గోడలు కూల్చడం మంచిది కాదని సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని వారు ప్రభుత్వాన్ని హైడ్రా కమిషన్ను హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్నా రెడ్డి, పున్నరెడ్డి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్ వేణు. రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అరకల సుధా, సురేష్ రెడ్డి, మహేందర్, పరుశురాం, హనుమంత్ చారి, ప్రవీణ్ గుప్త, రమేష్ గుప్తా, శంకర్ గుప్తా, మల్లికార్జున్, సత్యనారాయణ యాదవ్, ఆలయ కమిటీ మరి కుల సంఘం అధ్యక్షులు బిజెపి నాయకులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజయవంతంగా ఇందిరా మహిళాశక్తి సభ

పరేడ్ గ్రౌండ్ లో మహిళా దినోత్సవ సందర్భముగా జరిగిన సభలో పాలొగొన్న సీఎం రేవంత్ రెడ్డి మరియు మహిళలు

కంటోన్మెంట్, మార్చి 8 ప్రభాతవార్తః

సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి బహిరంగసభకు లక్షలాధిగా జనాలు తరలివచ్చారు. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఎంతోమంది రాజకీయ నేతలు, కార్యర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బహిరంగ సభలో ముఖ్యంగా మహిళా గృపు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటైన కుటీర పరిశ్రమల ద్వారా రూపొందిన వివిద రకాల వస్తువులు ఆకర్శనగా నిలిచాయి. చేతివృత్తుల ద్వారా తయారైన వస్తువులు ఎంతో ఆకర్శణీయంగా ఉన్నాయి. స్వయానా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలువురు ప్రముఖ నేతలతో కలిసి కుటీర పరిశ్రమల ద్వారా రూపొందిన తయారైన వస్తువులను ఎంతో ఉత్సాహంగా పరిశీలించారు. కొన్ని వస్తువులను తయారు చేసిన విధానాన్ని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఒకస్టాల్ వద్ద కంటోన్మెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే వెన్నెల గద్దర్ పాడిన పాటను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆసక్తిగా విన్నా రు. బహిరంగ సభలో పాల్గొనే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు జరిపారు. దాదాపు అన్ని ప్రవేశ మార్గా ల వద్ద తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు జరిపారు. దీంతో పాటు మొబైల్ టాయిలెట్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. అంతే కాకుండా బహిరంగ సభ కు వచ్చే వారికి ఆరోగ్య పరంగా అత్యవసర పరిస్థి తి ఏర్పడితే వెంటనే వైద్య సేవలు అందిం చేందుకు అవసరమైన ఏర్పాట్లు కూడా జరిపారు. ప్రవేశ మార్గాల వద్దనే ఉచిత వైద్య శిభిరాలను కూడా సిద్దంగా ఉంచారు. సభలో పాల్గొనే వారికి ఎదైనా చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా తక్షణ సేవలు అందించేందుకు అవసరమైన అంబులెన్స్ వాహనాలను కూడా ఉంచారు.

ఎమ్మెల్సీ కవితతో చెప్యాల రాజేశ్వర్‌రావు, మేఘనారాణి

ఎమ్మెల్సీ కవితను కలిసిన రాజేశ్వర్‌రావు

గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో-ఆర్డినేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు చెప్యాల రాజేశ్వర్‌రావు, సతీమణి మేఘనారాణిలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శనివారం హైదరాబాద్‌లో కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ సన్మానిస్తున్న పూజల హరికృష్ణ

సిద్దిపేట అర్బన్, మార్చి 8, ప్రభాతవార్త : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరో సారి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేలా ప్రతి కార్యకర్త సైనికుల్లా ముందుకు సాగాలని ఏఐసీసీ కార్యదర్శి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి విశ్వనాథన్ పిలుపునిచ్చినట్లు సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ తెలిపారు. హైదరాబాద్‌లో శనివారం విశ్వనాథన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారించారు. కాంగ్రెస్ పేదలు, రైతులు, మహిళలు, నిరుద్యోగుల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని త్వరలోనే నామినేటేడ్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని తెలిపినట్లు వివరించారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందన్నారు.

కరెన్సీపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

సిఎపిఎస్ఎస్ చైర్మన్ పరశురాం

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

హుస్నాబాద్ టౌన్, మార్చి 8, ప్రభాతవార్త : దేశంలో రిజర్వ్ బ్యాంక్ వ్యవస్థాపకులు ప్రపంచ మేధావి డా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని కరెన్సీ నోట్లపై ముద్రించాలని కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి చైర్మెన్ జేరిపోతుల పరశురాం డిమాండ్ చేశారు. శనివారం రోజున సాంస్కృతిక విభాగం జాతీయ కన్వీనర్ సంజీవతో కలసి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఈనెల 26న ఢిల్లీలో నిర్వహించనున్న కళాకారులు ధూంధాం కార్యక్రమానికి సంబందించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మొదటిసారిగా కరెన్సీ విలువను ప్రజలకు తెలియజేసిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. అలాంటి మహానుభావుని ఫోటోను కచ్చితంగా కరెన్సీపై ముద్రించాల్సిన అవసం ఉందన్నారు. దీనికోసమే 26వ తేదీన ఢిల్లీలో పెద్ద ఎత్తున ధూం ధాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, మేదావులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి కళాసమితి వ్యవస్థాపకులు మక్కెర సంపత్, కవి రచయిత వడెపల్లి మల్లేశం, రాజు, అశోక్, సంపత్, వెంకట్, రవిందర్, శ్రీకాంత్, మహేందర్ ఉన్నారు.

సమాన పనికి సమాన వేతన చట్టం అమలుచేయాలి

-సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య

గజ్వేల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త): మహిళలందరికీ సమాన పనికి సమాన వేతన చట్టం అమలుచేయాలని, కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు మొదట ఓటు హక్కు కోసం, పని గంటలు తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని లింగ వివక్షను పోరాటం నిర్వహించారని తెలిపారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు 16, 18 గంటల పని ఉన్న కారణంతో పనిగంటలు తగ్గించాలని, ఆరోగ్య సమస్యలు, ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యుడు మరాఠి కృష్ణమూర్తి, ఆర్‌పి సంఘం జిల్లా కార్యదర్శి సుభద్ర, కల్పన, మనోహరి, సుధారాణి, ఫాతిమా, సంధ్యారాణి, పావని, మసూదున్నీసా, వరకుమారి, భవాని, కృష్ణలీల, బాలమణి, జ్యోతి, రజిని, రాణి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

సిద్దిపేట అర్బన్, మార్చి 8, ప్రభాతవార్త : విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదం చేస్తాయని క్రాంతి హైస్కూల్ చైర్మన్ అర్పితరెడ్డి, కరస్పాండెంట్ భగవాన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మైత్రి వనం క్రాంతి హైస్కూల్‌లో శనివారం విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రంగాలలో ప్రదర్శించిన ప్రయోగాలు, ప్రాజెక్టులు తల్లిదండ్రులను చూపరులను ఎంతగానో అకట్టుకున్నాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీసి శాస్త్ర సాంకేతిక రంగాల్లో అసక్తిని పెంచుతాయన్నారు. పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

ప్రతాప్‌రెడ్డి నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలి

గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త): బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డబుల్ బెడ్‌రూం ఇళ్ల బాధితులకు ఇళ్లు ఎందుకు అప్పజెప్పలేదని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి విమర్శించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డి నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీని ఆసియాలోనే అద్భుతంగా నిర్మించామని ఎన్నికల సమయంలో త్రిడీ వీడియోలు చేసి ప్రచారం చేసుకున్నారు కదా, కనీస అవసరమైన శ్మశానవాటిక, ఖబ్రస్థాన్ కట్టలేక పోయారన్నారు. ఆర్‌అండ్‌ఆర్ కాలనీవాసులకు ఇండ్లు ఖాళీ చేయించేటప్పుడు అప్పటి ప్రభుత్వం రవాణా ఖర్చుల కింద ప్యాకేజీకి రూ.50వేలు కేటాయిస్తే అవి ఎవరు దండుకున్నారో బయట పెట్టాలన్నారు. పాపము సొమ్ములో ప్రతాప్‌రెడ్డి భాగస్వామియే అని మరిచిపోకన్నారు. నిర్వాసితుల ఉసురు కెసిఆర్‌కు తగులుతుందని, సర్వం కోల్పోయిన త్యాగధనులతో రాజకీయాలు చేయడం సరైందికాదన్నారు. నీకు దమ్ముంటే కెసిఆర్‌ను గజ్వేల్‌కు రమ్మను లేదా మీతో పాటు మేము ఫాంహౌజ్‌కు వచ్చి డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ధర్నా చేద్దామన్నారు. మల్లన్నసాగర్ నిర్మాణం పేరిట ఏడు గ్రామాల ప్రజలను కెసిఆర్, హరీష్‌రావు, వారి తాబేదార్ ప్రతాప్‌రెడ్డి నిలువునా మోసం చేసి అనుచరులకు నిబంధనలకు విరుద్ధంగా వందల కొలది ప్లాట్లు, కోట్ల నగదు దోచిపెట్టినట్లు విమర్శించారు. కెసిఆర్ అండతోనే అవినీతి, అక్రమాలకు పాల్పడగా మల్లన్నసాగర్‌లో ఉన్న సమస్యలపై ప్రశ్నించే వారిపై హత్య చేసేందుకు సైతం కుట్రలు పన్నిన విషయాన్ని గుర్తుచేశారు.

మాట్లాడుతున్న వంటేరు నరేందర్‌రెడ్డి

దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉంది

-మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్

పది సంవత్సరాలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలో ఉండి మొదటిసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత గజ్వేల్ నడిబొడ్డున భారీ బహిరంగ సభ ఏర్పాటుచేసి గజ్వేల్ ప్రజలకు అండగా నేనున్నానంటూ కాలికి ముళ్లు దిగితే నోటితో తీస్తానని, పేదల కోసం 5వేల డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టిస్తానని మాట ఇచ్చి తప్పిన ఘనుడు కెసిఆర్ కాదా అని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఘాటుగా విమర్శించారు. వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని, గతంలో మల్లన్నసాగర్ బాధితుల సమస్యల కోసం కెసిఆర్‌ను తన ఇష్టం వచ్చినట్లు తిట్టిన సంగతి మరిచిపోయారా అన్నారు. డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు ఇళ్లు ఇచ్చే బాధ్యత గజ్వేల్ ఎమ్మెల్యేపై ఉందన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రతిపాదన పంపి డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు న్యాయం చేయాలన్నారు. ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతాప్‌రెడ్డి రాజకీయ డ్రామా ఆడుతున్నారని, గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇందిరాపార్కు-కోటమైసమ్మ రోడ్డులో ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు రోడ్డు వేయకుండా అడ్డుపడ్డారని, అధికారం వచ్చిన తర్వాత అవేమీ పట్టించుకోకుండా రోడ్డు నిర్మాణం కొరకు ఇళ్లు కోల్పోయిన బాధితులకు పైసా నష్టపరిహారం ఇప్పించలేదన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రతాప్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని, మాటలు ఎవరూ నమ్మరన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రజల సమస్యలను గుర్తుకురాలేదా అని ఎద్దేవచేశారు. కార్యక్రమంలో ముంపు గ్రామాల నాయకులు, ఏఎంసి డైరెక్టర్ నర్సింహా రెడ్డి, శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, కుంట్ల లక్ష్మారెడ్డి, సుభాష్‌చంద్రబోస్, ముట్రాజ్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ జహీర్, లక్ష్మణ్, పెర్క నాగరాజు, ఆంజనేయులు, గాడిపల్లి శ్రీనివాస్, నేత నాగరాజు, శివులు, జూపల్లి లక్ష్మణ్, అరుణ్, ఏఎంసి డైరెక్టర్ యాదగిరి, శ్రావణ్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, జహంగీర్, హస్సాన్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

దప్పుల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్సీ వర్గీకరణను నాలుగు గ్రూపులుగా చేయాలి

మిరుదొడ్డి, మార్చి 8, ప్రభాతవార్త : షమీం అక్తర్ ఇచ్చిన నివేదికలో ఉన్న లోపాలను సవరించి అన్నికులాలకు రిజర్వేషన్లు అందేలా చూడాలని.. మంత్రి వర్గంలో మాదిగలకు రెండు పదవులు కేటాయించాలని..ఎస్సీ వర్గీకరణ 3 గ్రూపులుగా కాకుండా ఎబిసిడి అనే 4 గ్రూపులుగా చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగల దప్పుల ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం చేసిన వర్గీకరణను స్వాగతిస్తున్నాం కానీ ప్రభుత్వం చేసిన వర్గీకరణలో లోపాలు ఉన్నాయని వాటిని సవరించి శాస్త్రీయంగా రిజర్వేషన్లు అన్ని కులాలకు పంచాలన్నారు. జస్టిస్ షమీం అక్తర్ గడువును నెలరోజులు పెంచడం జరిగిందని మాదిగలు ఈ సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ సర్కారు మాదిగలను మోసం చేసే పనిలో ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్మారం కుమార్, గటనీ శాంతికుమార్, శంకర్, గట్టని రాజనర్సు, రవి. రోడ్డ నరేష్, మల్లేశం, కర్ణాకర్, బాలపోచయ్య, వంశీ, నవీన్, కుమార్, భూపాల్, దీపక్, ప్రవీణ్, నితిన్, మహేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గం

నూతన అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న దృశ్యం

గజ్వేల్ టౌన్, మార్చి 8 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఓటింగ్ పద్ధతి ద్వారా శనివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా అరిగె ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్య దర్శిగా ముండ్రాతి వంశీ, గౌరవ అధ్యక్షునిగా కొడిశెల ప్రశాంత్, ఉపాధ్యక్ష లుగా బందెల కరుణాకర్, ముండ్రాతి భానుకుమార్, కోశాధికారి తిప్పారం కనకయ్య, కార్యవర్గ సభ్యులుగా అరిగె చింటు, ముండ్రాతి శివ, కొడిసెల రవి, కుక్కల ప్రవీణ్, గజ్వేల్ లింగం, బుర్రి మధు, ప్రచార కార్యదర్శిగా మిందె ప్రవీణ్, అధికార ప్రతినిధిగా క్షీరసాగరం నర్సింలు, సలహాదారు లుగా ఎడ్ల భూమయ్య, కొడిశెల గిరిబాబు, అరిగె అశోక్‌కుమార్, ముండ్రాతి రాజు, కృష్ణ, కుక్కల శ్రీనివాస్, కొడిశెల మల్లేశం, చంద ప్రవీణ్‌కుమార్, ఎడ్ల రవి, గజ్వేల్ శైలేష్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షుడు చంద ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపిటిసి అరిగె అశోక్‌కుమార్, మాజీ సర్పంచ్ ఎడ్ల భూమయ్య, రాజు, భాస్కర్, రవి, నాగరాజు, కనకయ్య, ముఖేష్, గణేష్, శివప్రసాద్, బాలచందర్, నరేష్‌కుమార్, రవికుమార్, నర్సింలు, శేఖర్, కరుణాకర్, విలాస్‌కుమార్, ప్రశాంత్, వంశీ, భానుకుమార్, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

కొల్చారం, మార్చి 8 ప్రభాతవార్త: మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ ఆలయంలో శనివారం వేద మంత్రోచ్చరణల మధ్య పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ రావడంతో భక్తి పారవశ్యంతో ఆలయంలో సందడి నెలకొంది. అనంతరం ఆలయంలో శ్రీ పోచమ్మ తల్లికి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయం ముందు భజన భక్తులు భక్తి పాటలు పాడుతూ భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, పెద్దలు, భక్తులు తపాల్గొన్నారు.

మాట్లాడుతున్న వక్తలు

చట్టాలు అమలు చేసి మహిళలకు రక్షణ కల్పించాలి

టిఎస్ యుటిఎఫ్

సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) ఆధ్వర్యంలో శనివారం అంతరాజ్జతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "ప్రమాదంలో మహిళల హక్కులు మన కర్తవ్యం" అనే అంశంపై సంగారెడ్డి పట్టణంలోని కేవల్ కిషన్ భవన్‌లో మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తలుగా హాజరైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి.అరుణశ్రీ,, డాక్టర్ లలిత ఫెర్టిలిటీ హాస్పిటల్, సౌజన్య అడ్వకేట్ , సుమయ్య అడ్వకేట్ లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పని ప్రదేశంలో, ప్రయాణంలో కుటుంబంలో రక్షణ కోసం నిర్భయ చట్టం, గృహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం తీసుకొచ్చి అమలు చేస్తున్న పరిస్థితి ఉన్నప్పటికీ వాటి అమలులో జాప్యం జరగడం, కొన్ని సందర్భాల్లో అమలుకు నోచుకోకపోవడం లేదని, ప్రభుత్వాలులు ఆ చట్టాలని కచ్చితంగా అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. సువర్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అమరేశ్వరి, జిల్లా కార్యదర్శిలు వి. అనురాధ, కృష్ణకుమారి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసన్న, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి. విశాలి, టీఎస్ యుటిఎఫ్ కేజీబీవీ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు విశాలాక్షి, టీఎస్ యుటిఎఫ్ నాయకులు నాగమణి, సౌభాగ్య, ఎం. సుచరిత, రాజేశ్వరి, ఉమారాణి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బి. సాయితేజ, ఆర్. సింహాచలం, జిల్లా కమిటీ సభ్యులు రవి, వై. నిరూప రాణి నాయకులు ఎం. జోష్ణ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 8 ప్రభాతవార్త : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ ఆఫీస్ మీటింగ్ హాల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా ఈ సందర్భంగా వివిధ రంగాలలో రాణించిన వారికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ జ్యోతి ర్మాయి, ఎంపీడీవో మధులత, యువ న్యాయవాది లక్ష్మి, సఖి సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ కల్పన,లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థి దశ నుండే భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని అటువైపు ఎదిగేందుకు పట్టుదలతో కృషి చేయాలని సావిత్రిబాయి పూలే రమాబాయి అంబేద్కర్ చిట్యాల ఐలమ్మ మల్లు స్వరాజ్యం మహనీయులు పోరాడి హక్కులు సాధించారని అన్నారు ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, గజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, సామాజిక ఉద్యమ నాయకులు లలిత, శారమ్మలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్, సింగర్ సుహాసిని, మహిళా నాయకురాలు అరుణ, దివ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం శివకుమార్ బి రాజు జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్ దివాకర్ శ్రీనివాస్ సామాజిక ఉద్యమ నాయకులు బసవరాజ్ పోతురాజు పవన్ పద్మ హరిక దివ్య విద్యార్థినిలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

మహిళలు బాగుంటేనే దేశం బాగుంటుంది

అంతర్జాతీయ దినోత్సవంలో వక్తలు

గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త): మహిళలు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటుందని ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహిళా దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మాజీ ఏఎంసి చైర్మన్లు మాదాసు అన్నపూర్ణ, శ్రీనివాస్, ఖాజా విరాసత్‌అలీ, నవాజ్‌మీరా, వంటేరు ఉమా గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, బబ్బూరి రజిత, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, గుంటుకు శిరీష రాజు, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చన శివకుమార్, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, అత్తెల్లి మాధవి శ్రీనివాస్, శీర్ల శ్యామల మల్లేశం, బొగ్గుల చందు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అరుణ భూపాల్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మంజులరెడ్డి, సునీత, కోల సద్గుణ, అల్వాల బాలేష్, ఉమర్, అహ్మద్, ఫర్జానా, రజియా పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

సిద్దిపేట అర్బన్, మార్చి 8, ప్రభాతవార్త : రాష్ట్ర సర్కారు మహిళలకు ప్రాధాన్యతనిచ్చే కార్యక్రమాలను చేపడుతుందని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్టణ ఎం.డి. ఇమామ్(అత్తు) అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్‌లో పనిచేస్తున్నా మహిళా కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కారించి అనంతరం చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్యాదరి మధు, గయాజుద్దీన్, హర్షద్, విజయ్, డేనియల్, అనిల్, అమాన్ తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో...

హుస్నాబాద్ రూరల్, మార్చి 7,ప్రభాతవార్త : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం హుస్నాబాద్ బస్‌డిపోతో పాటు బస్టాండ్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కండక్టర్లతోపాటు ప్రయాణికులు పారిశుధ్య కార్మికులను డిఎం వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇద్దరు మహిళా కండక్టర్లకు ప్రశంసా పత్రాలు అందిచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బస్టాండ్‌లో మహిళా ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విధులు నిర్వహించే మహిళలకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే దేశం బాగుపడుతుందన్నారు.

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో...

పట్టణంలోని మార్కెట్‌యార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కెట్ కమిటీ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వైస్‌చైర్మెన్ బంక చందు, పాలకవర్గం మార్కెట్ యార్డులో పని చేసే మహిళలతో పాటు మహిళా రైతులను శాలువాలతో సత్కరించి వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలి

హుస్నాబాద్ టౌన్, మార్చి 8, ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో ముందుడాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద ఎంఎంబి ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డితో కలసి హుస్నాబాద్ పట్టణానికి చెందిన పలువురు మహిళలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్లు పెరుక భాగ్యరెడ్డి, నాయకులు బొల్లి శ్రీనివాస్, ఎఎండి సభ్యులు సంపత్, సుధాకర్ ఉన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట రూరల్, మార్చి 8, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకులు, కార్యకర్తలను శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముద్దం లక్ష్మీ, తప్పట శంకర్, వాహబ్, అజ్మత్, మంద వనజ, సంతోష, మహిపాల్‌రెడ్డి, సత్యనారాయణ, కవిత, శారద, రజిని, సన తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాణి స్కూల్‌లో...

జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శ్రీవాణి స్కూల్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయురాలు ఉపన్యాసాలతో, మహిళ హక్కులను తెలిపారు. ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులకు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, మెమోంటోలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఐ శ్రీను ఆధ్వర్యంలో...

సిద్దిపేట రూరల్, మార్చి 8,ప్రభాతవార్త: జ

లోక్ అదాలత్ లో 49 కేసుల పరిష్కారం

-బొంరాస్‌పేట్ ఎస్ ఐ అబ్దుల్ రహుఫ్

బొంరాస్‌పేట్, మార్చి 8, ప్రభాతవార్త:
కక్షి దారులు రాజి పడటం ద్వారా బొంరాస్ పేట్ మండలంలో 49 కేసులు పరిష్కారం అయినట్లు ఎస్ఐ అబ్దుల్ రహుఫ్ అన్నారు. శనివారం కొడంగల్ కోర్ట్‌లో న్యాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్ లో 13 సాధారణ కేసులు, 34 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కరించబడినట్లు అయన తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కొక్కరికి కోర్ట్ 2 వేల రూపాయల చొప్పున జరిమాన విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, వాహన దారులు మద్యం సేవించి నడపారాదని రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దని సూచించారు. మరోసారి గొడవలకు తవివ్వకుండా శాంతి యూతంగా మెలగాలని తెలిపారు.

సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమి డైరెక్టర్ మల్‌రెడ్డి అనుషను టీచింగ్ ఫ్యాకల్టీ, సిబ్బంది ఘనంగా సన్మానించిన దృశ్యం

చేవెళ్ళ, మార్చి 8, ప్రభాతవార్త
నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, మహిళల లేనిదే సృష్టి లేదని అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమి డైరెక్టర్ మల్‌రెడ్డి అనుష సూచించారు. అంతార్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శనివారం అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమి డైరెక్టర్ మల్‌రెడ్డి అనుష ను టీచింగ్ ఫ్యాకల్టీ, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనుశ్రీ ఎడ్యుకేషనల్ అకాడమి డైరెక్టర్ మల్‌రెడ్డి అనుష మాట్లాడుతూ మహిళా సాదికారితకు తన వంతు సహకారం చేస్తున్నామన్నారు. మహిళలకు తక్కువ ఖర్చుతో బ్యూటిషన్, ట్రైలరింగ్, ప్రి ప్రైమరి, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్, కంప్యూటర్ వంటి టెక్నికల్ విద్యను కార్పోరేట్ స్థాయిలో అందిస్తున్నామన్నారు. వేసవి సెలవులలలో విద్యార్థులకు ప్రత్యేకంగా 30 రోజుల క్రాష్ కోర్సులను నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు వారి స్వశక్తితో కుటుంబానికి ఆర్థికంగా ఆండగా నిలబడే స్థాయికి ఎదగాలని, మహిళకు కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. జాతీయ స్థాయిలో గుర్తింపుతో వెసవిలో స్పోకెన్ ఇంగ్లీష్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. మహిళలు కోర్సులను నెర్యుకోవాలనుకున్న వారు పోన్ నంబర్ 7993470575, 9381863895లను సంప్రదించాలని కోరారు.

బలవంతపు భూసేకరణ చేస్తే మరో పోరాటం చేస్తాం

సభ్యత్వ నమోదు చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు.

దుద్యాల్, మార్చి8, ప్రభాతవార్త: బలవంతంగా రైతుల నుండి భూసేకరణ చేస్తే రైతుల పక్షాన మరో పోరాటం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు అన్నారు. మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని లగచర్ల, హకీంపేట్, రోటిబండ తండా, పుల్చర్లకుంట తండా, పోలేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక వాడకు రైతులు తమ అంగీకారంతో భూములు ఇస్తేనే తీసుకోవాలని అంగీకారం లేని రైతుల దగ్గర ండి బలవంతంగా, బెదిరింపులకు పాల్పడి భూములు తీసుకుంటే మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. రైతుల పక్షాన పోరాటాలు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. భూసేకర ణ విషయంలో ప్రభుత్వం 2013 భూసేకరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయలేకపోతున్నారని అన్నారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ప ఎలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఇబ్బందులకు గురి చేస్తే రైతులు ఎవ్వరు కూడా అభద్రతకు గురి కాకుండా ప్రభుత్వం పై ప్రజాస్వామ్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, జిల్లా నాయకులు సత్తయ్య, చిలుకమూరి సత్తయ్య, రైతులు బసప్ప, విష్ణువర్ధన్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీల గెలుపుతో బిజెపి నాయకుల సంబరాలు

ఘట్‌కేసర్‌లో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: ఉమ్మడి కరీంగనర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ పట్టభద్రుల, టీచర్ల నియోజకవర్గం నుంచి బిజెపి మద్దతుతో ఎమ్మెల్సీలుగా మల్క కొమరయ్య, సి.అంజిరెడ్డిలు గెలుపొందడంతో బిజెపి నాయకులు సంబరాలు నిర్వహించారు. ఘట్‌కేసర్ పట్టణంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ జరిపారు. అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. రహదారిపై నినాదాలు చేస్తూ బ్యాండ్ మేళాలతో ఎదులాబాద్ రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి మద్దతుదారులు విజయం సాధించడం ప్రధాని మోదీ పాలనపై విశ్వాసాన్ని చాటుతుందన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు బిజెపి వైపు నమ్మకంతో ఉన్నారని నిరుద్యోగ పట్టభద్రులు, టీచర్ల సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్సీలు కృషిచేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు బసవ రాజుగౌడ్, రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, ఎదుగని శ్రీరాములు, పల్లె మధుసూధన్‌గౌడ్, కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, గుండ్ల రామతీర్థ, సుభాషిని, పసులాది చంద్రశేఖర్, మచ్చేంధర్‌రెడ్డి, గొంగళ్ల బాలేశ్, మమతశర్మ, మాధవి, రేఖ, ఆకుల పద్మ, కొమ్మిడి జైపాల్‌రెడ్డి, క్రిష్ణయాదవ్, అనిల్‌గౌడ్, వివిధ మోర్చాల నాయకులు, పదాధికారులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం

ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: వేసవిలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదం చేస్తాయని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఆవరణలో శనివారం జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు ఎ.యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యాదగిరియాదవ్ మహిళలతో కలిసి రిబ్బన్ కత్తిరించి చలివేంద్రం ప్రారంభించి త్రాగునీటిని అందించారు. గత 14 సంవత్సరాలుగా బస్‌టెర్మినల్‌లో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికులు, పాదచారులు, పరీక్షల సమయంలో విద్యార్థుల దాహార్తిని తీర్చేందు కు సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కుతాడి రవీందర్, మాజీ వార్డుసభ్యులు కొత్తకొండ వెంకటేశ్, నాయకులు కేశవపట్నం అంజనేయులు, శశిధరణ్, తరబాయి, ప్రేమలత, రాణి, బాలమణి, కంది ప్రేమ్‌కుమార్, గాజుల వీరేందర్‌యా దవ్, ప్రసన్న, సొరశ్రీనివాస్‌గౌడ్, బండారు రాందాసు, గోపాల్‌గౌడ్, గణేశ , తోకరాజు, శివరాత్రి సురేశ , అబ్బసాని ప్రవీణ్, కంది సాయిరాం, నర్సింగ్‌రావు, ఇరిటం జగదీష్, కడుపొల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాట్లాడుతున్న జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్

మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న నాయకులు

మహిళలను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా

మహిళా ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అన్నోజిగూడలో డ్వాక్రా సంఘాల సమక్షంలో కేక్ కట్‌చేయించి సంబంరాలు జరుపుకుంటున్న మాజీ చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

సిహెచ్‌సీలో వైద్యురాళ్లను సన్మానిస్తున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

ఎస్సై అనితకు సంబంధించిన కాంగ్రెస్ యువ నాయకులు

మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా సిబ్బందిని సన్మానించిన సీఐ సత్యనారాయణ

జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కీసర మండలంలో..
కీసర,మార్చి8,ప్రభాతవార్తః ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఎదగాలని మేడ్చల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, ఎస్ఎస్‌టి సిఎఫ్ఎల్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని మహత్మ జ్యోతి రావు పూలే బిసి మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత, మ్యాజిక్, పాటలచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు వనీత, సుష్మ, ఆర్థిక అక్షరాస్యత మండల కో ఆర్డినేటర్ విశ్వనాథ్, కౌన్సిలర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ మండలంలో
దౌల్తాబాద్,మార్చి 8,ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా దౌల్తాబాద్ మండలంలోని గోకఫస్లవాద్ గ్రామంలో ఫైనీయర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా ఆ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు, మహిళా సిబ్బందికి కొడంగల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ శనివారంరోజు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గోకఫస్లవాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భీంరెడ్డి, శ్రీకాంత్, గోపాల్, ఫైనీయర్ స్కూల్ డైరెక్టర్ వీరేశం, ఉపాధ్యాయులు రాజ్‌కమల్, అబ్దుల్ రహమాన్, శ్రీనివాస్, నర్సిములు, మహిళా ఉపాధ్యాయులు శ్వేత, నజీమ, మంజుల, మాధవి, మహాలక్ష్మి, మనీష, మహమూద, అరుణ, యశోద, కవిత, గోవిందమ్మ, సౌమ్య, స్వాతి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో
జిల్లెడు చౌదరిగూడ, మార్చి 8,(ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ ఆద్వర్యంలో ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో ఎంఎన్‌హెచ్‌సి పద్మజ, రాణి, యాదమ్మలను శాలువాలతో సన్మాణించారు. సమాజంలో మహిళకు ఉన్నత స్థానం కల్పించె విదంగ ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బాబురావు, అన్వర్, శ్రీనివాస్, సురేష్, వెంకటేష్, యాదయ్య, రాములు పాల్గొన్నారు.

ఆమనగల్లు మండలంలో...
ఆమనగల్లు, మార్చి8, ప్రభాతవార్త; మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించేలా ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలని ఐద్వా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఇంద్ర అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు ఎంపీడీఓ కార్యాలయంలో ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, ఎంపీడీఓ కుసుమ మాధురి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అమంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత , శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కవిత, డి వై ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పిప్పలా శివ శంకర్, సీఐటీయూ జిల్లా నాయకులు పెంటయ్య, మధ్యాహ్న భోజన పథకం జిల్లా నాయకులు పద్మ, ఆశ వర్కర్ యూనియన్ ప్రెడీడెంట్, నిరుమల, అనిత, బిబి, ,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో....
భారాస ఆధ్వర్యంలో శనివారం ఆమనగల్లు పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆమనగల్ మాజీ జడ్పిటిసి అనురాధపత్యనాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి పలు రంగాల మహిళలతో కలిసి కేక్ కట్ చేసి మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు మాజీ కౌన్సిలర్ రాధ వెంకటయ్య, విమలమ్మ, లలితమ్మ, ఈదమ్మ, సుగుణమ్మ, మంగమ్మ, జ్యోతి, కమలమ్మ, అమృతమ్మ, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, గంపవెంకటేష్, చుక్క నిరంజన్ గౌడ్, జోగు వీరయ్య, వైస్ చైర్మన్ సత్యం, సోనా శీను నాయక్, సరితపంతునాయక్, ఎంగలి రఘు, ఖలీల్, ఒకటో వార్డు పంతునాయక్, హేమ్లా నాయక్, వడ్డే వెంకటేష్, వరికుప్పలగణేష్, లండంయాదయ్య, చలి చీమలసతీష్, వడ్డేమోని శివకుమార్, కొమ్ము ప్రసాద్, సైదులు గౌడ్, జంతుక కిరణ్, మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, గోపాల్ నాయక్, జగన్, మత్రియ నాయక్, నాటుశివ, వసుపుల జంగయ్య, కమటం జయపాల్, గండికోట శంకర్, జయమ్మ, గాజుల లక్ష్మమ్మ, తదితరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దుద్యాల్ మండలంలో
దుద్యాల్, మార్చి 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలోని నేతాజీ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. మహిళా దినోత్సవం కావడంతో పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పలువురు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు వారి వారి అభిప్రాయాలను తెలియజేస్తూ ఆనందపడ్డారు. డీఈవోగా చందన, ప్రధానోపాధ్యాయురాలిగా హారిక లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సాయిలు, ఉపాధ్యాయులు రవి, మోహన్, మంజుల, కవిత, అనిత, పరమేశ్వరి, మౌనిశ్వర్, నవనీత, భాగ్యమ్మ, మథీనా, కవితా తదితరులు పాల్గొన్నారు.

అన్నోజిగూడలో
ఘట్‌కేసర్ రూరల్, మార్చి 8, ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజ ప్రగతి సాధ్యమౌతుందని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలోని డ్వాక్రా భవనం వద్ద అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను మహిళల సమక్షంలో శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళల చేత కేక్ కటౌచేయించిన అనంతరం మాట్లాడుతూ మహిళలు వంట గదికే పరిమితం కాకుండా ఉద్యోగ ఉపాధి వ్యాపార రంగాల్లో రాణించినపుడే ప్రగతి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నల్లవెల్లి లక్ష్మీ ముదిరాజ్, గ్రామ మహిళా సంఘాల అధ్యక్షురాలు రహీమ బేగం, ఆర్‌పీలు వనజ, పద్మ, లావణ్య, శ్రీలత, సింగిరెడ్డి నర్సమ్మ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలో
ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ పరిధిలోని మహిళా అధికారులు, సిబ్బందికి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సన్మానం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కీసరగుట్ట డైరక్టర్ సగ్గ అనిత, సామాజిక ఆరోగ్య కేంద్రంలో మహిళా వైద్యురాళ్లను, పోలీస్‌స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లను, స్వయం ఉపాధి పొందిన మహిళలకు, ఎన్‌జిఓ, రిటైర్డ్ టీచర్ సుశీలను మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, మాజీ వార్డుస భ్యులు బర్ల దేవేందర్, కొరుబోతు నాగరాజు, మీసాల సుధాకర్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, , నాయకులు మోత్కుపల్లి శ్రీనివాస్, బొక్క సంజీవరెడ్డి, అబ్దుల్‌ఖయ్యూమ్, రాజు, అనిల్ పాల్గొన్నారు.

ధారూరు మండలంలో..
ధారూరు, మార్చి 8, ప్రభాతవార్త: మహిళలేళ సృష్టికి మూలం అని వికారాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పట్లోళ్ల అవినాష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎస్సై అనితకు పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళల ు అందరూ గౌరవించాలని, మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కార్తీక్ రెడ్డి, ప్రకాష్, యాదగిరి, శివకుమార్ ,మల్లేష్, నరేష్, సుభాష్, మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో...
మేడ్చల్, మార్చి 8. ప్రభాతవార్త ః అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే మహిళా సిబ్బందిని మేడ్చల్ సీఐ సత్యనారాయణ శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేడు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళలు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ కుటుంబ పోషణలో శక్తి వంచన లేకుండా పని చేస్తూన్నారన్నారు. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ పాసిటీవ్‌గా ఆలోచిస్తూ మానసిక స్థిరత్వంతో ఉండాలని సూచించారు. జీవితాన్ని క్రమశిక్షణతో మలుచుకోవడంతో పాటు విధి నిర్వహనలో నిబద్ధతతో పన చేయాలన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలి : ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

దోమ.మార్చి 8 ప్రభాతవార్త మహిళా సంఘాల బలోపేతం కోసం లక్ష్యానికి మించి మహిళలకు వడ్డి లేని రుణాలు అందించడం జరుగుతుందని పర్గి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం నాడుదోమ మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి స్వగహ క్యాంటీన్‌ను, మండలంలోని రాకొండ, ద్రహ్మన్‌పల్లి, గంజిపల్లి, దిర్సంపల్లితాండా, గుండాల్, గుట్ల చెల్కతాండాలో సిసిరోడ్ల నిర్మాణానికిప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళ దినోత్సవసందర్భంగా కేక్ కట్ చేసి మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ యాదవరెడ్డి, ఎఎంసి డైరెక్టర్ శాంతకుమార్, ఏఎంసీ డైరెక్టర్ప్రభాకర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు శివ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంతిరెడ్డిజిల్లా ఉపాధ్యక్షులు రాములు నాయక్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చక్రధర్ రెడ్డి, అనంతయ్య బాసుపల్లి, కాంగ్రెస్ నాయకులు రాములు గౌడ్, మొగులయ్య గౌడ్, శంకర్ నాయక్, చాపల శ్రీనివాస్, ప్రేమ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న టి.రాంమోహన్‌రెడ్డి

స్తంభం తొలగించి నీటి పైపులైన్ పునరుద్ధరణ

ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ మైసమ్మ గుట్టకాలనీలో మంచినీటి పైపులైన్ పునరుద్ధరణ చేయించి నీటి సరఫరా చేశారు. ఇంటింటికి ఉన్న నీటి పైపులైన్ కరెంట్ స్తంభం కోసం తవ్విన గుంతలో ధ్వంసం కావడంతో ప్రజలు నీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికులు మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్‌ను కలిసి సమస్య తెలియజేయడంతో ఆయన విద్యుత్, మున్సిపల్ సిబ్బందికి చెప్పి మరమ్మత్తు పనులు చేయించారు. శనివారం పైపులైన్‌కు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని జేసీబీతో తొలగించి నీటి పైపులైను పునరుద్ధరించి నీటి సరఫరా అయ్యే విధంగా పనులు చేశారు. గత రెండు సంవత్సరాలుగా పైపులైన్ జాయింట్ లేక నీటి సమస్యతో అవస్థలు పడుతున్నామని మాజీ సర్పంచ్ చొరవతో సమస్య పరిష్కారం అయ్యిందని ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ కౌన్సిలర్ కుతాడి రవీందర్, శివరాత్రి సురేశ్, నవీన్, సిబ్బంది ఉన్నారు.

మైసమ్మగుట్టకాలనీలో పైపులైన్ మరమ్మతు చేయిస్తున్న దృశ్యం

మహిళా అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయం

ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త: మహిళా అధికారులు, సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఘణాపూర్ మాజీ సర్పంచ్ వేముల మమత మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ మహిళా సిబ్బంది, పారిశుద్య కార్మికులను ఆమె శాలువా కప్పి సన్మానం చేశారు. ప్రతి మగాడు విజయం వెనుక మహిళ ఉంటుందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో సగం ఉన్న మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభా ప్రాటవాలను ప్రదర్శిస్తున్నారని తెలిపారు.

అంగరంగ వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం

నవాబుపేట మార్చి 8,ప్రభాతవార్త : తెలంగాణ శ్రీశైలంగా ఖ్యాతిగాంచిన ఎల్లకొండలో కోలువు దీరిన ఆదిదంపతులు శివపార్వతుల కళ్యాణమహోత్సవం శనివారం అంగరంగా వైభవంగా జరిగింది. వేదపండితుల మంత్రోచ్చరణల సాక్షిగా అశేష భక్తజనుల కరతాల ధ్వనుల మధ్య కళ్యాణం కనులపండగా జరిగింది. ప్రతిఏటా లాగే నిర్ణయించి సుముహూర్తానికి వేద పండితులు కళ్యాఘట్టాన్ని సూర్తిచేశారు. ఈ మహోత్సవం ఆలయ ధర్మకర్తల మండలి చర్మన్ పట్లోళ్ళ భరత్‌రెడ్డి పర్యావేక్షనలో నిర్వహించారు. పట్లోళ్ళ దెవేందర్‌రెడ్డి గండక్యోతిని సమర్పించారు. కళ్యాణ మహేత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ళ కార్తిక్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, బీజేపి , బీఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్, గాలయ్య, మహేశ్వర్‌రెడ్డి, ముకుంద్‌రెడ్డి, శాంతకుమార్, సంతోష్, శ్రీనివాస్, పూజారులు నగరాజుస్వామి, భస్వరాజ్‌స్వామి, పూర్ణచందర్‌స్వామి, జగదీష్‌స్వామి, నాగరాజుస్వామి, తదితర